జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 9 | జనవరి | 2026 ◆ పేజీలు : 5

## కేజీబీవీని సందర్శించిన ఎంపీడీవో రాజారావు



**పాలేరు ఆర్.సి, జనవరి0 8, ప్రజా జ్యోతి:** ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి మండల ఎంపీడీవో రాజారావు విద్యార్థులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని గంగబండ తండా గ్రామం వద్ద నిర్వహిస్తున్న కేజీబీవీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనేది సిబ్బందిని

మిగతా 2 లో...




# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- అర్హులైన దివ్యాంగులకు పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ జారీ
- బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కట్టుదిట్టమైన చర్యలు
- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందని అన్నారు.దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకం

మిగతా 2 లో...

# మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి

### రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్



- మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణకు 155 కోట్ల 30 లక్షలు మంజూరు
- మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** మిర్చి మార్కెట్ యార్డ్ మొదటి దశ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలని వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు.ఖమ్మం లోని మిర్చి మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఆధునీకరణ పనులను గురువారం వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో

మిగతా 2 లో...

## చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోషల్ మీడియాలో చిన్న పిల్లల అశ్లీల ( చైల్డ్ పోర్నోగ్రఫీ) వీడియోలను చూసి షేర్ చేసిన కేసులో ఒక వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ కేసు వివరాలకు వెళ్తే టి జి సి ఎస్ బి ఎన్ సి ఆర్ పి నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్సప్లోయిటెడ్ చిల్డ్రన్ ) ఆధ్వర్యంలో సోషల్ మీడియాలలో జరిగే మానిటరింగ్ లో భాగంగా ఫేసుబుక్ లో చైల్డ్ పోర్నోగ్రఫీ చూసి, షేర్ చేసిన కేసులో సిఎస్ఈఏఎం (చైల్డ్ సెక్సువల్ ఎక్సప్లోయితతిన్ అండ్ అబ్యూస్ మెటీరియల్) కంటెంట్ ఆధారంగా నమోదు చేసిన కేసులో భాగంగా వి.నిరంజన్ కుమార్, 40 సం,రాల వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆన్లైన్లో గాని, ఇంటర్నెట్లలో గాని, సోషల్ మీడియాలో గాని ఎవరైనా చైల్డ్ పోర్నోగ్రఫీ

మిగతా 2 లో...

## పోలింగ్ కేంద్రాల పరిశీలన చేసిన మున్సిపాలిటీ కమిషనర్ మేడూరి




**కల్లూరు జనవరి 08 ప్రజా జ్యోతి:** కల్లూరు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు గురువారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ముందస్తు చర్యలలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలినలో పోలింగ్ బూత్ ల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించారు. మున్సిపల్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, నీటి సౌకర్యాలు, శౌచాలయాలు, షేడ్ లు,సరిగ్గా ఏర్పాటు చేయాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలంటూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీరితోపాటు మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు , సిబ్బంది పాల్గొన్నారు.

## చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

(మొదటి పేజీ తరువాయి...)

గురించి సెర్చ్ చేసిన గాని , చూసినా గాని, షేర్ చేసిన గాని, చట్ట ప్రకారం నేరస్తులు అవుతారని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఫణిందర్, ఇన్స్పెక్టర్ కె.నరేష్,ఎస్ఐలు రంజిత్ కుమార్, విజయ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## కేజీబీవీని సందర్శించిన ఎంపీడీవో రాజారావు



(మొదటి పేజీ తరువాయి...)

అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు తమ బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కేజీబీవీ లలో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని మెరుగైన విద్య లభిస్తుందని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లోనే విద్య బోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలను వారికి కల్పించాలని సూచించారు. మెరుగైన విద్య బోధన చేసి ఫలితాలు ఉన్నతంగా వచ్చేలా వారిని తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు మార్గదర్శకంగా ఉండాలని కోరారు. అనంతరం ఆయన విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చాలా రుచిగా ఉందని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజారావుతోపాటు పాలేరు పంచాయతీ సెక్రటరీ హరీష్ పాఠశాల బోధన బోధన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి - గోపాలరావు




**ఖమ్మం – వైరా జనవరి 8 ప్రజా జ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ శత జయంతి ఉత్సవాలు ఈనెల 18న ఖమ్మం ఎస్సార్ అండ్ బీ.జే.ఎన్.ఆర్ కాలేజీ గ్రౌండ్ నందు లక్షలాది మందితో ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతున్న సందర్భంగా సభను, ర్యాలీని విజయవంతం చేయాలని గురువారం వైరా పార్టీ కార్యాలయంలో గోడ పోస్టర్స్ పార్టీ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 18న జరుగు బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి రాజా వస్తున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ సభ్యులు కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, రైతాంగం, మహిళాలు, అభ్యుదయవాదులు మీడియా మిత్రులు ప్రైవేట్ ఉద్యోగస్తులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు వివిధ రకాల ప్రజానికం భారీ సంఖ్యలో పాల్గొని సభను, ర్యాలీని విజయవంతం చేయాలని కోరినారు .ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, పార్టీ సభ్యులు గౌరవరపు జగదీష్ ,గారపాటి అశోక్ , తగరం గురుమూర్తి ,గోరంపూడి రంజిత్ ,రామకృష్ణ నరసింహ, సుధాకర్ ,దారా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు





(మొదటి పేజీ తరువాయి...)

సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలని అన్నారు.స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అర్హులైన దివ్యాంగులందరికి పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ అందించేలా చర్యలు తీసుకున్నామని, అర్హులకు అందేలా సదరం సర్టిఫికెట్ జారీ అంశాన్ని ర్యాండంగా చెక్ చేస్తామని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని, ఖమ్మం జిల్లాలో కంటిచూపు సమస్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో దివ్యాంగులకు 5 శాతం అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. దివ్యాంగులకు ఆత్మ గౌరవ భవనం మంత్రి అనుమతితో త్వరలో భూ కేటాయింపులు చేస్తామని అన్నారు.నూతన మీ–సేవా కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం అందేలా చూస్తామని,కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.హైదరాబాద్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో తాను బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశానని అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు.దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఆత్మగౌరవం భవనం కేటాయింపు చేయాలని అన్నారు. దివ్యాంగులకు రవాణా నిమిత్తం వాహనాల రిజిస్ట్రేషన్,డ్రైవింగ్ లైసెన్స్ జారీ లో సమస్యలు రాకుండా చూడాలని కోరారు. విద్యా శాఖలో నూతనంగా ప్రారంభించిన ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా పని చేస్తుందని, దీనిని అద్భుతంగా రూపొందించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొని మొదటి,రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసి దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ.డా.వేణుమాధవ్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్,దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు,దివ్యాంగులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి





(మొదటి పేజీ తరువాయి...)

కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ,సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా రాబోయే మార్కెటింగ్ సీజన్ లో మిర్చి తరలింపుకు అనుకూలంగా ఉండేందుకు అవసరమైన అదనపు మార్కెట్ షెడ్స్, ఇతర స్ట్రక్చర్ల నిర్మాణ పనులను ఫిబ్రవరి 15 వరకు పూర్తి చేయాలని అన్నారు.రైతులు మార్కెట్ యార్డ్ లోకి రాగానే మంచి అనుభూతి పొందాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అన్ని వసతుల కల్పన ఉండాలన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లలో ఆరోజు ధర ఎల్ఇడి స్క్రీన్లలో ప్రదర్శించాలన్నారు. ఏజెంట్ , ట్రేడర్, రైతులకు లాభసాటి గా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచి గ్రేడ్ కు మంచి రేట్ రావాలన్నారు..ప్రవేశం వద్దనే ఏ లాట్ కి వెళ్ళాలి,ఎంత టైం పడుతుంది, స్లాట్ బుకింగ్, రష్ గురించి రైతుకు పూర్తి సమాచారం ఉండాలన్నారు.రైతు దర్జాగా వచ్చి, స్లాట్ బుకింగ్ చేసుకొని, ధర కూడా పారదర్శకంగా పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్లో సిసి టివి కెమెరా ల ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు రాత్రి బస చేస్తే, అందుకు తగ్గట్టు అన్ని వసతుల కల్పన చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్యాంటీన్, సోలార్ పవర్, వేయింగ్ బ్రిడ్జ్ ల ఏర్పాట్లు ఉండాలన్నారు.హార్టికల్చర్ అధికారితో తక్కువ నిర్వహణ, ఆకర్షణీయం, నీడనిచ్చే మొక్కల పెంపకం చేపట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం లోని మిర్చి యాడ్ ఆధునీకరణ కోసం ప్రభుత్వం 155 కోట్ల 30 లక్షల రూపాయలను కేటాయించిందని,ఆధునీకరణ పనులను రెండు దశలలో చేపట్టాలని నిర్ణయించామని, మొదటి దశలో 114 కోట్ల 96 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా 7 షెడ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేసి 5 షెడ్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డు వద్ద అవసరమైన టాయిలెట్స్, ఓవర్ హెడ్ ట్యాంక్, ఆర్ఓ ప్లాంట్ ,సంపు,పంప్ రూమ్, ప్రహరీ గోడ, హై మాస్ లైటింగ్, అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫైటింగ్ పైప్స్ వేసే పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వం ఇప్పటి వరకు 39 కోట్ల 41 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు.ప్రస్తుతం సాగవుతున్న మిర్చి పంట మార్కెట్ కు వచ్చే సమయానికి వినియోగించుకునే విధంగా మార్కెట్ షెడ్లు, ఇతర స్ట్రక్చర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఇట్టి తనిఖీల సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) మండల మహాసభను జయప్రదం చేయండి

**-- యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏపూరి, కొత్తూరి**



**కారేపల్లి, జనవరి 8 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో( గంగమ్మ తల్లి గుడి పక్కన ) నేడు శుక్రవారం జరిగే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు ) మండల మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్ లు కోరారు. సింగరేణి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ , యూనియన్ జిల్లాఅధ్యక్షులుఏనుగువెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , టి యు డబ్ల్యూ జే (ఐ జేయు ) జిల్లా ఉపాధ్యక్షులు తాతా శ్రీనివాసరావు లు పాల్గొంటారని తెలిపారు. యూనియన్ సభ్యులందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరిస్తే నష్టపోయేది

- అధిక సంఖ్యాకులు సామాన్య ప్రజల
- బాగం హేమంతరావు సిపిఐ జాతీయ సమితి సభ్యులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ప్రభుత్వ రంగ బ్యాంకులను నష్టపోయేది కష్టపదేది అధిక సంఖ్యాకులైన సామాన్య మధ్యతరగతి ప్రజలు మాత్రమేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రవింద్ర నాథ్ (ఏ.పి.టి.బి.ఇ.ఎఫ్) ఏ.ఐ.యు.బి.ఇ.ఏ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ బ్యాంకుల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ.పి.టి.బి.ఇ.ఎఫ్) తలపెట్టిన జన జాగృతి యాత్ర మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరానికి చేరుకుందని. ఈ జన జాగృతి యాత్రను కామ్రేడ్ ఉమా మహేష్, కెనరా బ్యాంకు ఉద్యోగి, హైదరాబాద్ లో మొదలు పెట్టారని ఉమా మహేష్ ను అభినందించారు. ఈ యొక్క జన జాగృతి సైకిల్ క్యాంపెయిన్ యాత్ర జనవరి 6వ తేదీన హైదరాబాద్ నుండి బయల్దేరి జనవరి 7వ తేదీన సాయంత్రం ఖమ్మం కు చేరుకుంది.ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ విలీనాలను వెంటనే నిలిపివేయాలి. ప్రభుత్వ రంగ బ్యాంకులలో తగినంత నియామకాలు వెంటనే చేపట్టాలి. చాలా రోజులుగా పెండింగ్ లో వున్న బ్యాంకులలో 5 రోజుల పని దినాలను వెంటనే అమలుచేయాలన్నారు.ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ వలన ముఖ్యంగా నష్టపోయేది సామాన్య ప్రజలేనని, ఈ ప్రైవేటీకరణ వలన చిన్న, సన్నకారు రైతులు, చిరు వ్యాపారులు మరియు బడుగు, బలహీన వర్గాల వారు చాలానష్టపోయే ప్రమా దం ఉందని వివరించారు. మరియు బ్యాంకులలో తగినంత నియామకాలు చేపట్టాలని,కేంద్రప్రభుత్వం బడా బా బుల బకాయి ఋణ మాఫీలు వెంటనే నిలిపివేయాలని కోరారు. ఖమ్మం నుండి జన జాగృతి సైకిల్ యాత్ర ను ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఏ.పి.టి.బి.ఇ.ఎఫ్ డిప్యూటి జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సమద్ ఖాన్, ఖమ్మం జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాజేష్, ఉపాధ్యక్షులు వి.శ్రీకాంత్,కుమార్, ఎ ఐటియుసి నాయకులు శివ రామకృష్ణ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామంలో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట




**సత్తుపల్లి జనవరి 08 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ ఏఈ శరత్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామం నుం చి పలు సమస్యలను సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉపసర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 11 కెవి వైర్లు ఇబ్బందిగా ఉన్నాయని,డ్యామేజ్ పోల్స్ తీసివేయాలని,ఇందిరమ్మ ఇండ్ల కు పోల్స్ ఏర్పాటు చేయాలని, మిడ్ పోల్స్ ఏర్పాటు చేయాలని వారు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఏఈ శరత్ మాట్లాడుతూ త్వరలో మీ సమస్యలకు పరిష్కారం చూపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేక సతీష్ రెడ్డి, దేశిరెడ్డి సౌజన్య, కూరపాటి శ్యామల, తొగర్త రంగమ్మ, కొలికిపోగు రాద, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో సిపిఐ మోటార్ సైకిల్ ర్యాలీ

- ఇంటింటికి సిపిఐ సభ సందేశం: దండి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభ జయప్రదం కోరుతూ గురువారం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం వద్ద ర్యాలీని సిపిఐ నగర కార్యదర్శి ఎసెకె జానిమియా జెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బైపాస్ రోడ్డు మీదుగా బస్ డిపో, మయూరి సెంటర్, పాత బస్టాండ్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ –రోడ్డు మీదుగా సిపిఐ కార్యాలయంకు చేరుకుంది. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ జనవరి 18న జరిగే సభ సిపిఐ వందేళ్ల పోరాటాన్ని మరోసారి ప్రజల ముందుకు తేనుందన్నారు. దశాబ్దాల పాటు సాగిన పోరాట చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సభ దోహదపడుతుందన్నారు. లక్ష లాది మంది పాల్గొనే ఈ సభకు సిపిఐ నాయకత్వంతో పాటు ముఖ్యమంత్రి –రేవంత్రెడ్డి కూడా హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. వందేళ్ల ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే ఈ సభ సందేశాన్ని ఇంటింటికి ప్రతి వ్యక్తికి తెలిపే కార్యక్రమంలో భాగంగా సభలు,సమావేశాలు,ర్యాలీలు నిర్వహిస్తున్నామని సురేష్ తెలిపారు. ఈ ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి,తాట వెంకటేశ్వర రావు,మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ,నూనె శశిధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ.నాయకులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, జ్వాలా నర్సింహారావు,మమత,శంకర్,హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికను ఆవిష్కరించిన ఎస్టీఓ



**సత్తుపల్లి జనవరి08(ప్రజా జ్యోతి ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గోడ పత్రికను గురువారం సత్తుపల్లి సబ్ ట్రెజరీ అధికారి సునీల్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన సంఘ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ,విశ్రాంత ఉద్యోగులకు అవసరమైన సమాచారాన్ని పాకెట్ సైజ్ డైరీలో పొందు పరచడం పట్ల అభినందనలు తెలిపారు. తమ కార్యాలయం నుండి అవసరమైన సేవలను నిరంతరం విశ్రాంత ఉద్యోగులకుఅందచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ప్రకాశరావు, రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి వెంకటరత్నం,సాంబశివరెడ్డి, గుండా కృష్ణయ్య,కన్నెకంటి శ్రీనివాసరావు, బద్రుద్దీన్,డి.కృష్ణయ్య,మధుసూదన రాజు, ఎస్టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

- ఎస్సై జగదీష్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తిరుమలాయపాలెం ఎస్ఐ జగదీష్ అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై తిరుమలయపాలెం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశమని, ఒక్క క్షణం అజాగ్రత్త, నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదానికి కారణమై ప్రాణం తీస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్బెల్ట్ పెట్టుకోకపోవడం లాంటివి ట్రాఫిక్ ఉల్లంఘనలేనని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని,ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను వెంట తీసుకెళ్లాలన్నారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవ్ చేయాలన్నారు. మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నట్లు వెల్లడించారు.




## 102,108 వాహనాలను తనిఖీ చేసిన భాగీస్ మిశ్రా



**సత్తుపల్లి జనవరి 08(ప్రజా జ్యోతి ):**జీవీకే ఈ ఎన్ ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హెడ్ ఆఫీస్ హైదరాబాదు నుండి వచ్చిన 1962( పశు సంచార వాహనం ) వాహనాల రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ బాగిస్ మిశ్రా ఖమ్మం జిల్లాలో ఉన్న 1962 ( పశు సంచార వాహనం )వాహనాలను తనిఖీ చేశారు. ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని పశుసంచార వాహనాలలో మరియు 108,102 వాహనాలలో ఉన్న మందులను రికార్డులను పరిశీలించారు. ఉద్యోగుల పనితీరును,జిల్లాలో ఉన్న అధికారుల పర్యవేక్షణను పరిశీలించారు. ఈ తనిఖీలో ఖమ్మం జిల్లా మేనేజర్ ఆవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. వాహనాల పనితీరును బావుందని బాగిస్ మిశ్రా అభినందించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట




**కారేపల్లి, జనవరి 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీలోని రోట్ట మాకురేవు గ్రామంలో సర్పంచ్ మొతి వీరస్వామి, విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ వై. రమేష్ కుమార్, ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజా బాట ప్రోగ్రాం ద్వారా క్షేత్రస్థాయిలో విద్యుత్తు సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తాం రైతులు, గుహ విద్యుత్తు వినియోగదారులు ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్తు సమస్యలను పరిష్కరించుకోవాలని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామ పరిధిలోని రైతులు వారి యొక్క వ్యవసాయ మోటర్ల వద్ద ఉన్న సమస్యలను తెలిపారు, వెంటనే స్పందించి సిబ్బంది ఆ సమస్యలను పరిష్కరించారు. గ్రామములో ఉన్న వివిధ సమస్యలను పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీజ, ఫోర్ మెన్ లక్ష్మీనారాయణ, సిబ్బంది వెంకటేశ్వర్లు, రసీదు, రైతులు, గృహ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే ప్రధాన ధ్యేయం



**కారేపల్లి, జనవరి 8, ప్రజా జ్యోతి:** గ్రామ అభివృద్ధి నా ప్రధాన ధ్యేయమని గేటు కారేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పూసం ఎల్లయ్య అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పూ సం ఎల్లయ్య గ్రామంలోని నీటి సమస్య పరిష్కారం కొరకు గురువారం పైపు లైను మరమ్మతులు చేయించారు. అనంతరం గ్రామంలోని వివిధ సమస్యలను గ్రామములో తిరిగి తెలుసుకొని ప్రజలతోటి మాట్లాడుతూ త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

## అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ

- సర్పంచ్ బూలి, సూపర్వైజర్ రాధమ్మ



**కారేపల్లి, జనవరి 08, ప్రజా జ్యోతి:**సింగరేణి మండలం, వెంకట్యా తండలో, గిద్దవారిగూడెం టు అంగన్వాడి కేంద్రంలో గురువారం ప్రీస్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూలి, సూపర్వైజర్ రాధమ్మ మాట్లాడుతూ గర్భిణీలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి పోషకారాన్ని తీసుకోవాలన్నారు. మహిళలు ఐసిడిఎస్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని క్లుప్తంగా వివరించారు. మహిళలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జర్పుల శాంతి, బానోత్ కుమారి, పుష్పలత, సుజాత, ఆశా కార్యకర్త రాధ, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిని వృథా చేయకండి... కొత్తూరు పాలకవర్గం



**సత్తుపల్లి జనవరి 08 (ప్రజా జ్యోతి):**కొత్తూరు గ్రామంలో త్రాగునీటి సరఫరా పరిమితంగా ఉన్నందున, ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా జాగ్రత్త వహించాలని,గ్రామ పంచాయతీ వేడుకుంటుంది.గ్రామంలోని పల్ల ప్రాంతంలో ఉన్న గృహాల వారు, తమ అవసరానికి సరిపడినంత నీరు వచ్చిన వెంటనే తప్పనిసరిగా నల్లాని బంద్ చేయాలని,పల్ల ప్రాంతంలో నల్లా తెరిచి ఉంచడం వల్ల, మెరక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీరు సరిపోకుండా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ విషయాన్ని గమనించి, గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో,నీటిని ఆదా చేసి, సమానంగా అందరికీ త్రాగునీరు అందేలా సహకరించవలసిందిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాస రావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,పాలకవర్గం తెలియజేసింది. నీటిని వృథాగా పోనీయటం వల్ల నష్టమే గాని లాభం లేదని, ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకొని మిగిలిన నీటిని ఇంకొకరికి అందిస్తే వారి కి ఉపయోగకరంగా ఉంటుందని,ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని కోరారు.

## గొల్లమందల వెంకటేశ్వర కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు రఘు

**కల్లూరు జనవరి 08 ప్రజా జ్యోతి :**కల్లూరు మున్సిపాలిటీ పరిధి శాంతి నగర్ కు చెందిన గొల్లమందల వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా మృతి చెందారు. వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లక్కినేని రఘు. అనంతరం కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుల్లారావు, ఖమ్మం పాటి రమేష్, ఆదూరి కిరణ్, దాసరి రవి, మల్లాది బసవయ్య, జిల్లా తిరుమలరావు, రావూరి సీతారాములు, బానోతు కృష్ణ, కంచ పోగు రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పొంగులేటి ఇంట ఆత్మీయ మాధురియం

- స్వరాజ్యమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**అధికార హోదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం.సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు.ఆయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా నసాగిస్తున్నారు.అమ్మ అత్తమ్మల పర్యవేక్షణలో ఆప్యాయత వద్దన ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు.కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది.హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం ఘుమఘుమలాడే పసందైన రుచులు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు ఫ్లవర్ బాదుషాలు మిక్చర్ నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి.మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం ఏడాది పొడవునా పంచే అనురాగం పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ పచ్చడిప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది.ఎన్నిపనులున్నా తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.

## గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి





**కల్లూరు జనవరి 08 ప్రజా జ్యోతి :**కల్లూరు మండలం పేరువంచ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం సోమవారం తొలి గ్రామ సభ నిర్వహించి గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజలు, అధికారులు పాలకవర్గం కలిసి సమస్యలు అవసరాలు ప్రత్యక్షంగా తెలుసుకుని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న నూతన గ్రామ పాలకవర్గం. సర్పంచ్, ఉప సర్పంచ్ లు, గ్రామ సభలో నిర్దేశించిన మూడు సమస్యల్లో మొదటిగా పంచాయతీ ఆఫీస్ మరమ్మత్తులు మంగళవారం నుండి మొదలుకొని వేగవంతంగా పూర్తిచేసే నిర్వహణలో ఉన్నారు మరియు రెండో సమస్యగా గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీ స్కూలు ఎదురుగా ఉన్న చేతి పంపు మరమ్మత్తులు చేసి కాలనీ వాసులకు నీళ్లు అందించడం జరిగింది. పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని చేతి పంపులను మరమ్మత్తులు చేపట్టినందుకు మరియు దోమల వల్ల ఇబ్బంది పడుతున్నారని సమస్య సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి దృష్టికి వెంటనే స్పందించి వాడుక లేని దోమల నివారణ ఫాగింగ్ యంత్రాన్ని మరమ్మత్తులు చేయించి దోమల నివారణ కు ఫాగింగ్ చేయించారు. గ్రామ అభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖ, పౌర సంబంధాల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తామని నూతన పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిమి కృష్ణ వేణి భరత్, వార్డు మెంబర్స్ బడుగు వెంకటేశ్వరరావు, కోట ఉపేంద్ర, కొండపల్లి మురళి, మరియు రామిరెడ్డి, పాశం శీను, మారేష్, షేక్ సైదులు, జల చంద్రుడు, విజయ్, సన్నీ, సాయి, రామకృష్ణ, రాఘవ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్లను ఆవిష్కరించిన డాక్టర్ తుమ్మల యుగంధర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**మంత్రి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ తుమ్మల యుగంధర్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయం ప్రజలతో,నాయకులతో కిటకిటలాడుతూ జనసంద్రంలా మారింది.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, సత్వర చర్యలు చేపడుతూ బాధితులకు అండగా నిలుస్తామని డాక్టర్ తుమ్మల యుగంధర్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందనిభరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు తమ తమ వ్యాపార క్యాలెండర్లను ఆవిష్కరించారు.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా క్యాంప్ కార్యాలయం ఉత్సాహభరిత వాతావరణంతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించిన సర్పంచ్ చిన్నయ్య

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:**రఘునాధపాలెం మండలం కొర్లబోడు తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయకు,ఉపసర్పంచ్ బానోత్ భీంలా నాయక్ ఆధ్వర్యంలో గురువారం అంగనవాడి స్కూల్ లో మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం తన ఒడిలో చిన్నారిని కూర్చో బెట్టుకొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అంగన్వాడి పిల్లలు అందరికీ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి ఆయా మరియు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం

- హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** బుధవారం హైదరాబాద్ గాంధీభవన్ లో టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏ ఐ సి సి సెక్రటరీ పెరుమాళ్ విశ్వనాథన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు,ముఖ్య నాయకులు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎంజిఎన్ఆర్ఇ డిఎబచావో సంగ్రామ్ పేరిట పెద్ద ఎత్తున ప్రజలకు తెలియజేయాలని అదే విధంగా 2005లో యు పి ఏ ప్రభుత్వం చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) హక్కుల ఆదారిత చట్టం, ఇది ప్రతి గ్రామీణ కుటుంబానికి వేతన ఉపాధిని డిమాండ్ చేసి చట్టపరమైన హక్కును హామీ ఇస్తుందని,డిమాండ్ వచ్చిన 15 రోజుల్లోపు రాష్ట్రం ఉపాధిని అందించటానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉంటుందని, లేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించబడుతుందని, ఈ చట్టపరమైన అర్హత యొక్క నిర్వహించే లక్షణం. MGNREGA గ్రామీణ జీవనోపాధి భద్రతకు మూల స్థంభంగా ఉండి, ఏటా 5–6 కోట్ల ఉపాధిని ఇస్తూ కష్టాల వలసలను తగ్గిస్తూ,గ్రామీణ వేతనాలను పెంచుతూ మన్నికైన సమాజ ఆస్తులను సృష్టిస్తుందని,డిమాండ్ ఆధారిత డిజైన్ హామీ ఇవ్వబడిన బ్యాంకుల ద్వారా చెల్లింపులు ద్వారా మహిళలు,దళితులు,ఆదివాసీలు మరియు అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చాయని ఈ పని దినాలలో 60 శాతం మహిళలు లబ్దిపొందారని అట్టి పథకానికి తూట్లు పొడుస్తూ కేంద్ర ప్రభుత్వం (బి జె పి) కొత్త వీబీ జీ రామ్ జీ చట్టం ఈచట్రం నుండి ప్రాథమిక నిష్క్రమణను సూచిస్తూ పనికి చట్టపరమైన హామీని తొలగిస్తూ తీసుకొన్న నిర్ణయాన్ని కేంద్రీకరిస్తుంది.గ్రామసభలు,గ్రామపంచాయితీలను బలహీన పరుస్తూ కేంద్రం యొక్క వేతన సహకారాన్ని 90 శాతం నుండి 60 శాతానికి తగ్గిస్తూ తద్వారా రాష్ట్రాలు మరియు గ్రామీణ,వలస కార్మికులపై ఆర్థికభారం మోపుతూ బడ్జెట్ పరిమితి కేటాయింపులు,వ్యవసాయసీజన్ లో పనిపై పరిమితులు, వేతన రక్షణ తొలగించి తప్పనిసరిగా ఉపాధిని తగ్గించడానికి,వేతనాలను అణచివేయడానికి గ్రామీణ దుస్థితికి దారితీస్తుందని ఈ కార్యక్రమం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి ఎంజిఎన్ఆర్ఇజి ఏ ఆధారమైన శ్రమ,గౌరవం మరియు గ్రామ స్వపరిపాలన విలువలను నీరుగార్చే ప్రయత్నాన్ని మరింత ప్రతిబింబిస్తుంది.గ్రామీణ, వలస కార్మికుల జీవనోపాధిపై ఈ దాడి తీవ్రతను గుర్తించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో గ్రామీణప్రాంత ప్రజలకు పని చేసే హక్కును రక్షించటానికి,ఎం జి ఎన్ ఆర్ ఈ ఏ ను దాని అసలు హక్కుల ఆధారిత రూపంలో పునరుద్ధరించటానికి జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల ఆదేశానుసారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,ఏ ఐ సి సి సెక్రటరీ పెరుమాళ్ విశ్వనాథన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రి వర్గ సూచన మేరకు రానున్న రోజులలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని,మహాత్మా గాంధీ పేరును యధావిధిగా ఉంచాలని కోరుతూ వీబీ జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించటానికి భారీ ఎత్తున కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

- యస్.బి.ఐ.టి కళాశాల మహిళా సదస్సులో వక్తల సూచనలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక స్వర్ణభారతి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో జరిగిన విద్యార్థినుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి యస్. పుణ్యవతి మాట్లాడుతూ గత తరంతో పోలిస్తే నేటి తరం మహిళలు పలు శాస్త్రీయ విజ్ఞాన, పారిశ్రామిక, క్రీడా మరియు పాలనా రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి కీలక కార్యక్రమాలలో కూడా తమ సామర్థ్యం, నాయకత్వం, దేశ భక్తిని నిరూపించారని తెలిపారు. కావున అందుబాటులో ఉన్న వనరులను సమర్ధవంతంగా సద్వినియోగించుకొంటూ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వ్యక్తిగతంగా ఎదగటమే కాకుండా మహిళలపై జరిగే దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని, స్వ శక్తిని పెంపొందింప చేసుకొని ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి సమాజ మరియు దేశ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలని తెలిపారు.స్త్రీ కొత్తగా బలమైన శక్తిగా మారాల్సిన అవసరం లేదని, స్త్రీ అంటేనే శక్తి అని, మారాల్సింది వారి ఆలోచనా విధానమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అవకాశాల కోసం ఎదురు చూసే బదులు అవకాశాలను కల్పించే స్థాయికి స్త్రీ ఎదిగిందని అభిప్రాయపడ్డారు. గత తరంలో కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో సైతం తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారని, భవిష్యత్తు స్త్రీలదేనని, మహళలు లేని రంగమే లేదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి అభిప్రాయపడ్డారు. కుటుంబం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని, కుటుంబ భాధ్యత స్త్రీ పై ఉండటం మహిళల ప్రాధాన్యతను సూచిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్. తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, విభాగ అధిపతులు డా కె. స్ఫూర్తి, డా సుప్రియ మీనన్, డా పద్మావతి, డా యోజన, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు యూనిఫాం పంపిణీ

- ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భూక్య సావిత్రి కోటేశ్వరరావు





**పాలేరు ఆర్. సి జనవరి 0 8 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలలో లాల్ సింగ్ తండా అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాల్ సింగ్ తండా సర్పంచ్ భూక్య సావిత్రి కోటేశ్వరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవతిపాల్గొని యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కార్ పాఠశాల తో సమానంగా అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం శుభపరిణామం చిన్నపిల్లలకు తల్లి తర్వాత అంగన్వాడీ టీచర్లే తల్లి వంటి వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు ఇలా దుస్తువులు పంపిణీ కార్యక్రమం చేయడం వల్ల చిన్నారులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు హాజరు శాతం పెరుగుతుందని ఈ సందర్భంగా అంగన్వాడి స్కూలుకు పప్పు కుక్కరు మరియు పది కుర్చీలు 3500 నగదును అంగనవాడి కేంద్రానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు వసంత పాలేరు సెక్టార్ సూపర్వైజర్ పుష్పావతి అంగన్వాడి టీచర్ పద్మ అంగన్వాడి ఆయా నాగమ్మ మాజీ సర్పంచ్ వెంకట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్. శ్రీదేవి గ్రామ దీపిక లతా గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషకాహారాని సద్వినియోగం చేసుకోవాలి

- చౌటపల్లి అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ లు పంపిణీ
- ముఖ్య అతిథిగా చౌటపల్లి గ్రామ సర్పంచ్ మక్కా రామకృష్ణ

**పాలేరు ఆర్. సి జనవరి 08 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలంలోని చౌటపల్లి లోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మక్కా రామకృష్ణ ఉపసర్పంచ్ నందిపాటి. ఉష ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పావతి కలిసి చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో పనిచేసే టీచర్లు తమ వృత్తిపరంగా న్యాయం చేయాలని, అదేవిధంగా సమయపాలన తప్పనిసరిగా పాటించి బాల బాలికలకు, గర్భిణీ స్త్రీలకు అందించే పోషక ఆహారాలు సక్రమంగా అందజేయాలని ఆయన కోరారు.సర్కార్ పాఠశాలతో సమానంగా అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు ఏకరూప దుస్తులు అమలు చేయడం శుభ పరిణామం అన్నారు. అంగన్వా డి కేంద్రంలో పిల్లలకు పోషక ఆహారం అందించాలని ప్రతి రోజూ బాలమృతం ఇవ్వాలని ప్రత్యేక శ్రద్ధతో పిల్లలను చసుకోవాలని ఆయన అన్నారు.చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్లే తల్లి వంటి వారని పిల్లలను ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని అంగన్వాడి సెంటర్లో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఇలా దుస్తులు అందించటం వలన పిల్లల్లో సమానత్వం, ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు హాజరు శాతం మెరుగుపరుతుందన్నారు. కాబట్టి పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పుష్పవతి, అంగన్వాడి టీచర్లు బేగం, ఏఎన్ఎంలు రాణి, అరుణ, ఆశాకార్యకర్తలుపులమ్మ,విజయప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు మహిళలు చిన్నారులు, పాల్గొన్నారు.



## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కమిషనర్ రామచంద్ర రావు



**కల్లూరు జనవరి 8 ప్రజా జ్యోతి :** కల్లూరు మున్సిపల్ కమిషనర్ పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రత్యేక దృష్టి పెట్టారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కల్వర్టులు, డ్రైనేజీలు, రోడ్లు, బహిరంగ ప్రదేశాల శుభ్రతపై శ్రద్ధ పెట్టి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బందిని స్వయంగా పర్యవేక్షించి, మురుగు కాలువలను శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు.పట్టణంలో చెత్తా సేకరణను పక్డబందీగా చేపట్టడం, డ్రైనేజీల్లో నీటి నిలిమిని తొలగించడం వంటి అంశాలపై కమిషనర్ ఈ పనుల్లో పాల్గొని, సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పనులపై దృష్టి పెట్టనున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.